


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
7-1-2025
పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెబుదాం

### ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దాం
### :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్

ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈనెల 8 తేదీన విశాఖపట్నం రానున్న నేపథ్యంలో సహచర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విశాఖ సర్కుట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా చేద్దామని అన్నారు. ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయరున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అని ఏర్పాట్లు పూర్తి చేద్దామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామని అన్నారు. పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## విశాఖ చేరుకున్న డీజీపీ ద్వారకా



### ప్రధాని మోదీ రాకపై అధికారులతో సమీక్ష

విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్

ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు విశాఖ చేరుకున్నారు. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖ విచ్చేస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వచ్చిన ఆయన స్థానిక, ఇతర ప్రాంతాల అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ నేపథ్యంలో మోడీ రోడ్ షో ప్రారంభం కానున్న ఏయూ సమీప వెంకటాద్రి వంటిల్లు వద్ద మిగతా 2లో

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి
### : మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 6, మేజర్‌న్యూస్

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లను హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మద్యాహ్నం అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ బహిరంగ సభకు తీసుకువెడుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్.టి.సి. బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని ఆర్.టి.సి. అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసు కోవాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముందస్తుగా అని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు బోజనం సక్రమంగా, సమయానికి అందేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మండలాల నుండి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూటుమ్యాపు తయారుచేసుకోవాలని, అధికా రులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు యిబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాలను ముందు గా నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పార్కింగు ప్రదేశానికి పంపించాలన్నారు. విశాఖపట్నం అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలకడానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బాధ్యతలు కేటాయించిన సిబ్బం ది ప్రజలను సమీకరించి జాగ్రత్తగా తీసుకురావాలన్నారు. అధి కారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లా డుతూ దూర ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలను ఎక్కడ బస్సు ఎక్కితే అక్కడే దిగే విధంగా చర్యలు తీసుకోవాలని మిగతా 2లో

### ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో

## ఉక్కు పరిరక్షణ ఉద్యమం ఉధృతం

### కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ -దీక్షా శిబిరం వద్ద ధర్నా

గాజువాక, జనవరి 6, మేజర్‌న్యూస్

ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8వ తేదీన విశాఖ వస్తున్న నేపథ్యంలో ఉక్కు ఉద్యమం ఉధృతమైంది. విశాఖ ఉక్కును ప్రవేటీకరణ నుంచి తప్పించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గడచిన 1424 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు. వివిధ రూపాల్లో ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూ నిరసనను తెలుపుతున్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ విశాఖకు మూడోసారి వస్తున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు తెలుగోడు హక్కు అంటూ ఉక్కును ప్రవేటకరించమని మోడీ స్పష్టమైన ప్రకటన చేయాలని అలాగే ఉక్కును సెయిల్లో విలీనం చేస్తామని ప్రకటించాలన్న డిమాండ్తో ఉక్కు ఉద్యమాన్ని ఉధ్రతం చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీ వరకూ వివిధ ఆందోళనలకు ఉక్కు పోరాట కమిటీ శ్రీకారం చుట్టింది. ఆదివారం ఉక్కు నిర్వాసిత కాలనీల లో ర్యాలీలు నిర్వహించి సోమవారం ఛలో కలెక్టేట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సోమవారం కూర్మన్న పాలెం ఉక్కు రిలే దీక్ష శిబిరం వద్ద భారీ ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు పాల్గొని మాట్లాడారు. విశాఖ ఉక్కును మిగతా 2లో






### మక్కువలో నేనే స్వయంగా వచ్చి రోడ్డు వేస్తాను..

## ఎవరు ఆపుతారో చూస్తాను..

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరిక

మక్కువ, జనవరి 6, మేజర్‌న్యూస్



మక్కువలో నేనే స్వయంగా వచ్చి రోడ్లు వేసుకుంటాను. ఎవరు ఆపుతారో చూస్తాను. అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోం.. అంటూ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఘాటుగా హెచ్చరించారు. సోమవారము నాడు సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలంలో కాశీపట్నం గ్రామం నుండి మండలంలో 35 సీసీ రోడ్లను మండల టిడిపి అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయు అధ్యక్షతన పండగ వాతావరణం లో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్న సర్పంచ్, ఎంపీటీసీతో పనిలేకుండా నియోజవర్గం పరిధిలో గల మక్కువలో నేనే రోడ్లు వేస్తాను. ఎవరు అడ్డుకుంటారో చూద్దామని ఆమె హెచ్చరించారు. గోతులతో కూడుకున్న రాష్ట్ర చరిత్రలో, ఎన్నడు కనివినని రీతిలో కేవలం 100 రోజుల్లోనే 100 రోడ్లు నిర్మాణం పూర్తి మిగతా 2లో

## బయో మెడికల్ వేస్టేజ్‌పై దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

శ్రీకాకుళం, జనవరి 6, మేజర్‌న్యూస్

బయో మెడికల్ వేస్టేజ్ పై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బయో మెడికల్ వేస్టేజ్ పై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని నెలలకు ఒకసారి ఇన్స్పెక్షన్ చేస్తారని కలెక్టర్ అడుగగా ఆరు నెలలకు ఒక సారి ఇన్స్పెక్ట్ చేస్తామని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వివరించారు. ఎన్ని తనిఖీలు చేశారని, ఎన్నో సమస్యలు ఉంటాయని వాటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. బయో మెడికల్ పై తనిఖీ చేసిన డేటా అందజేయాలన్నారు. బయో మెడికల్ పై ఏ విధంగా చార్జ్ చేస్తారని కలెక్టర్ అడుగగా బెడ్స్ ప్రకారం చార్జ్ చేస్తామని చెప్పారు. ఆర్ ఎం పి డాక్టర్లుతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులు నుండి వచ్చే బయో మెడికల్ వేస్టేజ్ పై డిసిహెచ్ కలెక్టర్ కు వివరించారు. వచ్చే సమావేశం నాటికి రైంబో నుండి ఎంత వస్తుంది ఎంత రావాల్సి ఉందని తెలియజేయాలని ఈఈని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ నుండి, పంచాయతీల నుండి బయో మెడికల్ వేస్టే మేనేజ్ మెంట్ ను ఎక్కడ నుండి ఎంత వస్తుంది ఎంత రావాల్సి ఉందని తేడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ షకీలకు తెలియజేశారు. ప్రతీ రోజు 45 కేజీల వరకు బయో మెడికల్ వేస్టేజ్ తీసుకువెలతారన్నారు. ఒక్కో బెడ్ కు ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నెల రైంబోకి బయో మెడికల్ వేస్టేజ్ ఎంత ఇచ్చారో ఆ రశీదు తీసుకోవాలని చెప్పారు. ఏజన్సీకి బయో మెడికల్ వేస్టేజ్ సరిగా వెళుతుందా లేదా చూడాలన్నారు. వచ్చే సమావేశం నాటికి వివరాలతో రావాలని ఆదేశించారు. జెమ్స్ ఆసుపత్రి నుండి ఎంత వేస్టేజ్ వస్తుందని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల నుండి ఎంత బయో మెడికల్ వేస్టేజ్ ప్రతీ రేజు ఎంత ఇస్తారో రికార్డు మెంటైన్ చేయాలన్నారు. ముందుగా మిగతా 2లో



## విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి

### విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్



అరకులోయ, జనవరి 6, మేజర్‌న్యూస్

విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్ అన్నారు. మండలంలోని బోసుబెడ గుడ్ మార్నింగ్ ప్రైవేటు రిసార్ట్స్ లో ఫౌండేషన్ లిటరసీ అండ్ నుమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)పై ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్ ఎల్ ఎన్ పై గత నాలుగు రోజులుగా శిక్షణ మిగతా 2లో

## నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

### ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు విజయవాడలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఏపీ ఈఆర్సీ ఇన్‌ఛార్జ్ చైర్మన్ ఠాకూ ర్ రామసింగ్, పివిఆర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల ప్రతిపాదనలకు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను వీడియో కాన్ఫెరెన్స్(వర్చువల్) ద్వారా స్వీకరిస్తారని పేర్కొన్నారు. విజయవాడ కేంద్రంగా వర్చువల్ పద్ధతిలో ఏపీఈఆర్సీ నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని ప్రజలు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లను సంస్థ ఇప్పటికే పూర్తి మిగతా 2లో

## పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం!

### డీజిల్‌కు బదులు నీరు.. సీజైన వాహనం -బంకు యాజమాన్యాన్ని నిలదీసిన వినియోగదారుడు -దిక్కున చోట ఫిర్యాదు చేసుకోండి అన్న యాజమాన్యం -అధికారుల స్పందన కరువు.. గ్రీవెన్స్‌కు పరుగు

నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం గుండువిల్లిపేట వద్ద ఉన్న పెట్రోలియం బంకులో డీజిల్ లో నీరు కల్తీ జరిగినట్లు జలుమూరు మండలం గుగ్గిలి సర్పంచ్ కూర్మా రావు బంకు వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం 12 గంటల సమయంలో ట్రాక్టర్లో 2,000 రూపాయల డీజిల్ ను డ్రైవర్ కొట్టించగా గ్రామానికి చేరుకునే సరికి ట్రాక్టర్ పనిచేయకపోవడంతో పరిశీలించగా ట్రాక్టర్ డీజిల్ ట్యాంకులో నీటి నిల్వను గుర్తించామని ఆయన వాపోయారు. ఈ విషయంపై బంకు యాజమాన్యాన్ని, సిబ్బందిని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దిక్కున్న చోట ఫిర్యాదు చేసుకోమని అన్నట్లు ఆయన తెలియజేశారు. పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న దోపిడీని అధికారులు అడ్డుకోకపోవడంతో డీజిల్ పెట్రోలియం లో కొలతలు, నాణ్యతలో విపరీతపు దోపిడీ జరుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. నరసన్నపేట పరిసర ప్రాంతాలలో పెట్రోల్ బంకులలో నిరంతరము ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్న అధికారులు నెమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పెట్రోల్ బంకులలో జరుగుతున్న దోపిడీని అడ్డుకోవాలని ఎన్నో విజ్ఞప్తులు చేస్తూ ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పెట్రోల్ మిగతా 2లో



## కొత్త పోయిపల్లిలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ -పేసా గ్రామ సభ ఎన్నికలు పారదర్శకంగా జరపండి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్

పెదబయలు/పాడేరు, జనవరి 6, మేజర్‌న్యూస్



పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతి కొత్త పోయిపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్ వద్ద పలు సమస్యలు ఏకరువు పెట్టారు. ముఖ్యంగా జేజేఎం కింద బోర్ మంజూరు అయినప్పటికీ కనెక్షన్లు ఇవ్వలేదని, తాగునీరు సరిపోవటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ అక్కడ ఉన్న ఊట నీటిని స్టోర్ చేసి పంపింగ్ ద్వారా సరఫరా చేయడానికి, మిగిలిన నీటిని సాగుకు మళ్ళించ డానికి గల అవకాశాన్ని పరిశీలించా లని ఇంజినీ రింగ్ అధికారులను ఆదే శించారు. వాటర్ అండ్ సానిటేషన్ కమిటీల ఎన్నికలు ఒక వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా వర్షాకాలంలో మిగతా 2లో

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సభాస్థలానికి పలు మార్గాలలో చేరుకొనేవిధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని, లేకపోతే చివరి నిముషాలలో ట్రాఫిక్ లో చిక్కుకొనే అవకాశం ఉంటుందని, ప్రజలను మధ్యలో దింపివేయకుండా నిర్ణీత పార్కింగుకు వాహనం వెళ్లే విధంగా అధికారులు, పోలీసులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రతి బస్సుపై మండలం, గ్రామం, బాధ్యుని ఫోన్ నెంబరు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కార్యక్రమ ఏర్పాట్లను వివరించారు. జిల్లా నుండి 840 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం నుండి వేల మందిని సమీకరించడం జరుగుతుందని, వారిని బస్సులలో పంపించడం జరుగుతుందని, ప్రతి బస్సుకు ఇద్దరు సిబ్బందిని బాధ్యులుగా నియమించడం జరిగిందని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. బస్సులు గ్రామంలో 5గంటలకు ఏర్పాటుచేయడం జరుగుతుందని, 9 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం ఒంటిగంటకు చేరేవిధంగా ప్రణాళిక రూపొందించడంజరిగిందని తెలిపారు. బస్సులో అల్పాహార ప్యాకెట్ అందించడం జరుగుతుందని, భోజనం బస్సువద్ద యివ్వడం జరుగుతుందని తెలిపారు. సభ అనంతరం రాత్రి 8 గంటలకు బయలు దేరి 10 గంటలకు ప్రజలను వారి గ్రామంలో దింపేవిధంగా ఏర్పాట్లు చేసి, సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. మొత్తం ప్రక్రియను కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్ బాబు, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, లోకం నాగమాధవి, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను ఛైర్మన్ పి.వి.జి. కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వివి రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ చేరుకున్న డీజీపీ ద్వారకా

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు పరిశీలించారు. ప్రధాని బహిరంగ సభ నేపథ్యంలో ఐపీఎస్‌లతో చర్చించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు చెప్పారు. ఆయన వెంట నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కమిషనర్‌తో పాటు ఇతర ప్రభుత్వ ముఖ్య విభాగాల అధికారులున్నారు.

## బయో మెడికల్ వేస్టేజ్‌పై దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రుల బయో మెడికల్ వేస్టేజ్‌పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణశ్రీ, కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిసిహెచ్ ఎస్ కళ్యాణ్ బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీల, ఆయా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. పిల్లలకు పునాది స్థాయిలోనే మెరుగైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యాబోధనను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి విడతగా అరకులోయ, డుంబ్రిగుడ,అనంతగిరి మండలాలకు చెందిన 150 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్టు ఆయన చెప్పారు.రెండో విడత కింద జిల్లాలోని మరికొన్ని మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ నుమరసీపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.మండల విద్యాశాఖాధికారులు వంతల.త్రినాధరావు,పి.భారతి రత్నం మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన ప్రారంభమైన శిక్షణా తరగతులు 8వ తేదీ బుధవారం ముగుస్తాయన్నారు.వరుసగా ఆరు రోజులపాటు ఒకటి,రెండో తరగతుల బాల బాలికలకు విద్యా బోధన చేసే మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఎఫ్ ఎల్ ఎన్ పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు.ఈ శిక్షణా తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగపరచుకొని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయాలని వంతల.త్రినాధరావు,పి.భారతి రత్నం సూచించారు.అనంతరం విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్ కొత్తభళ్ళుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల,సుంకరమెట్ట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు.పాఠశాలల తనిఖీల్లో భాగంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గిరిజన బాలబాలికలకు గుణాత్మకమైన విద్యను అందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు టి.ఇస్మాయిల్, ఏ ఎం ఓ భాస్కరరావు,ప్రథం జల్లా కోఆర్డినేటర్ వి. వెంకన్న,మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్,రమేష్,శ్యాంసుందర్,బలరాం, మాణిక్యం,పద్మ,పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం!

(మొదటి పేజీ తరువాయి)

డీజిల్ డీలర్లతో అధికారులు ములాకత్ అవుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు పెట్రోల్ బంకులపై నిఘా పెంచి దాడులు నిర్వహించి, వినియోగదారులను మోసం చేస్తున్న పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్త పోయిపల్లిలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చెరువు నిండి కిందన ఉన్న పొలాలు ముంపుకు గురవుతున్నాయని, దాని వల్ల నష్టపోతున్నామని కొందరు కలెక్టర్ దృష్టికి తేగా ఎన్ఆర్ఇజిఎస్ కింద ప్రవాహ మళ్లింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పాటశాల శిధిలావస్థకు చేరుకున్నందున నూతనంగా నిర్మిస్తున్న పాటశాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పాటశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలిం చడంతో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఎక్కాలు చదివించడం, లెక్కలు చేయించడం చేసి సంతృప్తి వ్యక్త పరిచారు. బేస్ లైన్ పరీక్షలో సి గ్రేడ్ లో ఉన్న విధ్యార్ధులతో లేకలు చేయించి, చదివించి వారు మెరుగుపడటం పట్ల అభినందించారు. గ్రామంలో 53 గృహాలుండగా 20 మంది డిగ్రీ చదువు కుని ఖాళీగా ఉండటాన్ని గుర్తించిన కలెక్టర్ వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందిస్తామన్నారు. అక్కడ అందరూ పివిటిజి తెగకు చెందిన వారే ఉన్నారని, ఎవరికీ స్వంత ఇల్లు లేదని తెలుసుకుని పిఎంఎవై కింద మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే గ్రామంలో జరుగు తున్న పేసా గ్రామ సభ ఎన్నికల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ ఎన్నిక విధానాన్ని పరిశీలించి ఎటువంటి అవకతవకలు అవకాశం లేకుండా పారార్శకంగా నిర్వహిం చాలన్నారు. కొత్త పోయిపల్లి, వాకపల్లి గ్రామాలకు చెందిన 274 మంది ఓటర్లలో కోరం కు సరిపడా 93 మంది హాజరు కావడంతో ఉపాధ్యక్ష, కార్యదర్శిల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో పాంగి భాస్కర రావు ఉపాధ్యక్షులుగా, పాంగి బాష్కర రావు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ పూర్ణయ్య, పేసా ఎన్నికల ప్రత్యేకాధికారి, పశు సంవర్ధక శాఖ ఎడి రాజా రవికుమార్, పోలింగ్ అధికారి వి.చలపతిరావు, సర్పంచ్ బట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర ఆసుపత్రి సేవలపై దృష్టి సారించండి

### : భీశెట్టి బాబ్జి



విజయనగరం టౌన్ , మేజర్‌న్యూస్

విజయనగరం జిల్లా కేంద్ర సర్వజన ఆసుపత్రి లో ప్రజలకు అందుతున్న సేవలపై దృష్టి సారించి మరిన్ని మౌలిక సదుపాయాలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ ని, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్,జెడ్పీ చైర్మన్ తో సమావేశమై జిల్లా పౌరవేదిక బృందం కేంద్ర ఆసుపత్రి లో రోగులకు అందుతున్న సేవలు,మౌలిక సదుపాయాల పై చేసిన సర్వే నివేదికను అందచేసి వివరాలపై చరిచ్చించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఊహించని రీతిలో ఓపి,ఐపీ పెరిగిపోతోందని,డాక్టర్లు, రోగులు ఇరుకు గదుల్లో ఉండి నలిగిపోతున్నారని ప్రస్తుతం ఉన్న( జిజిహెచ్ ) జిల్లా కేంద్ర ఆసుపత్రిని వెంటనే ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించాలని,కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో న్యూరోసర్జరీ, న్యూరో మెడిసిన్,నేఫ్రాలజీ,యూరాలజీ,మెడికల్ అంకాలజీ,కార్డియాలజీ లతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహించాలని కోరారు,ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో అత్యంత అవసరమైన క్యాథ్ ల్యాబ్,రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే వైద్యం అందించే ట్రామాకేర్ సెంటర్ లేదని,ఆసుపత్రి ప్రాంగణంలో అత్యవసరంగా రోగుల బంధువులను ఆదుకునేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, కిడ్నీ రోగులకు వైద్యం అందించే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో పరిపాలన తో పాటు,మౌలిక సదుపాయాలు పరిశీలించే సిఎస్ఆర్ఎంఓ(సివిల్ సర్జన్ రెసిడెంటల్ మెడికల్ ఆఫీసర్)ఆర్.ఎంవో లేరని, అత్యవసరం గా జేసీ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని,కేంద్ర ఆసుపత్రినుండి ప్రతి చిన్న రోగానికి విశాఖపట్నం రిఫరల్ చేస్తున్నారనే ఆరోపణ ఉందని,రోగులు బంధువులు విశ్రాంతి భవనం లేదని,అంబులెన్స్ లు కూడా అందుబాటులో లేవని కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు, కార్యదర్శి తుమ్మగంటి రామ్మోహన్, పొన్నాడ కనకాచారి,ఇప్పలవలస గోపాలరావు, మమ్ముల తిరుపతి రావు,నాలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మక్కువలో నేనే స్వయంగా వచ్చి రోడ్డు వేస్తాను..

(మొదటి పేజీ తరువాయి)

చేసుకొని ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దక్కుతుందని గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సోమవారము నాడు సాలూరు నియోజకవర్గం పరిధిలో గల కాశీపట్నం నుండి మండలంలో 35 సీసీ రోడ్ల ప్రారంభోత్సవాన్ని పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. సాలూరు నియోజకవర్గం పరిధిలో నా సొంత మండల మైన మక్కువ గోతులు గుమ్ములతో ఉండటంతో కోటి 20 లక్షల విలువచేసే పదకొండు రోడ్లు మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన రోడ్లు కేవలం ఒక రోడ్డు మాత్రమే పనులు జరిగాయి. మిగిలిన రోడ్ల నిర్మాణానికి అక్కడ నాయకులు సహకరించడం ఏదన్న భావంతో ఆమె ఈ విధంగా హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధికి సహకరించాలని, లేదా మీరే రోడ్లు చేసుకుంటాను అనుకుంటే.? మీకు ఇస్తాను.. రండని ఆమె అన్నారు. అంతేగాని అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోమని హెచ్చరించారు. సర్పంచ్ , ఎంపీటీసీలతో పని లేకుండా నేనే స్వయంగా వచ్చి రోడ్లు వేసుకుంటానని ఆయన అన్నారు. అధికారులు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేగా నాకు హక్కు ఉంది. మంత్రిగా నాకు అధికారం ఉంది. నా మండలం బాగు చేసుకుంటాను. ఎవరు ఆపుతారో చూద్దాం... కచ్చితంగా మక్కువ రోడ్లు వేద్దాం అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభలో వ్యాఖ్యానించారు.పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 100 రోడ్లను 100 రోజుల్లోనే పనులు పూర్తిచేసుకుని రాష్ట్రంలో సాలూరు నియోజకవర్గం నుండి ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. మక్కువ మండలంలో 35 రోడ్లు పూర్తి చేసినందుకు మండల టిడిపి నాయకులను ఆమె అభినందించారు. సాలూరు నియోజకవర్గం పరిధిలో ఐదు కోట్ల రూపాయలతో 102 సిసి రోడ్లు పూర్తి చేసుకున్నట్టు ఆయన తెలిపారు. మరో 10 కోట్ల రూపాయలతో మక్కువ మండలంలో బిటి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ప్రారంభించిన రోడ్లు పూర్తి చేసిన తర్వాత అవసరమైతే మళ్లీ ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు. మండలంలో ఇంకా పూర్తి చేయాల్సిన సిసి రోడ్లు 30 ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కేంద్రం నుండి 300 కోట్ల రూపాయలు గిరిజన శాఖకు మంజూరు కాగా, అందులో 80 కోట్ల రూపాయలు సాలూరు నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించడం జరిగిందని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మరో 700 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చినట్లు అని తెలిపారు. రాష్ట్రంలో 110 అంగన్వాడి కొత్త సెంటర్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో 63 అంగన్వాడి పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు ఆమె వివరించారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతి కారణంగా రాష్ట్ర ఖజానాకు కన్నం పడిందని ఆమె ఎద్దేవా చేశారు.! రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశాల నుండి పెట్టుబడులకు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉండడంతో గ్రామాల అభివృద్ధికి మరింత దోహదపడుతున్నారని ఆమె కొనియాడారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంపీటీసీలు సహకరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. తాను ఎమ్మెల్యేగా , ఒక మంత్రిగా గ్రామాలు అభివృద్ధి చేసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండలంలో అనేకమంది టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరయ్యారు.

### అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోను

తాను ఓ ఎమ్మెల్యేగా , ఓ మంత్రిగా తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాను. అందుకు సర్పంచులు, ఎంపీటీసీలు సహకరించండి . కాదని అడ్డుపడితే ఊరుకోనని మంత్రి గుమ్మడి సంధ్యారాణి మండల కేంద్రమైన మక్కువ నాయకుల ఉద్దేశించి ఘాటుగా హెచ్చరించారు. గుమ్ములు గోతులతో ఉన్న మక్కువ అభివృద్ధికి కోటి 20 లక్షల రూపాయలతో 11 రోడ్లు ఇవ్వడం జరిగింది. అందులో కేవలం ఒక రోడ్డు మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన రోడ్లకు అక్కడ నాయకులు సహకరించడం లేదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆరోపించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని , లేదా మీరే రోడ్లు చేసుకోవాలనుకున్న మీకు ఇస్తాం రండి అని మంత్రి అన్నారు. అలా కాదని అభివృద్ధికి అడ్డుపడితే ఊరుకోబోమని ఆమె ఘటన హెచ్చరించారు. అభివృద్ధికి సహకరించని సర్పంచులు, ఎంపీటీసీలతో పని లేకుండా నేనే స్వయంగా వచ్చి రోడ్లు వేస్తాను. ఎమ్మెల్యేగా నాకు హక్కు ఉంది..! మంత్రిగా నాకు అధికారం ఉంది.! నా మండలాల నేను బాగు చేసుకుంటాను.

## ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేటీకరించమని ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలని, మూడేళ్ల పాటు ఉక్కుకు ట్యాక్స్ హాలీడే ప్రకటించాలని, పూర్తిస్థాయి ఉత్పత్తికి సహకరించాలని, సొంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని, కార్మికుల మూడునెల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఛలో కలెక్టరేట్కు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కూర్మన్నపాలెం టెంట్ నుంచి వడ్లపూడి, గాజువాక మీదుగా విశాఖ కలెక్టర్ కార్యాలయంకు చేరనుంది. ఈ ధర్నా కార్యక్రమంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులు అయోధ్యారాం, డి ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు తదితరులు మాట్లాడారు. రేపటి నుంచి టెంట్లో 38గంటల నిరాహారదీక్షను చేపట్టాలని నిర్ణయించారు. బైక్ ర్యాలీలో వేలాది మంది కార్మికులు, నిర్వాసితులు పాల్గొన్నారు,

## నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

చేసిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొని విద్యుత్ పంపిణీ సంస్థల ఛార్జీల ప్రతిపాదనల పై అభిప్రా యాలను తెలియచేసేందుకు సంస్థ పరిధిలోని వినియోగదారులు తమ సమీప విద్యుత్ పర్యవేక్షణ ఇంజినీరు (ఎస్ఈ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ) కార్యాలయాల్లో సంప్రదించి ఏపీఈఆర్సీ వారి అనుమతితో పాల్గొనవచ్చున్నారు. ప్రతీరోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు నేరుగానూ, రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులు, అభ్యంతరదారులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు https://eliveevents.com/apercpublichearing వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని(లైవ్ స్ట్రీమింగ్) వీక్షించే అవకాశాన్ని ఏపీఈఆర్సీ అధికారులు కల్పించారని తెలిపారు.

### 8న జరగాల్సిన శారీరక దారుఢ్య పరీక్షలు

## జనవరి 11కి వాయిదా

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైం, మేజర్‌న్యూస్

స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11వ తేదీకి రాష్ట్ర పోలీసు నియామక మండలి వాయిదా వేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం తెలిపారు. వైకుంఠ ఏకాదశి శాంతిభద్రతల పరిరక్షణ విధులను పోలీసుశాఖ నిర్వహించాల్సి ఉన్నందున జనవరి 8న విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించాల్సిన పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలను జనవరి 11న నిర్వహిస్తామన్నారు. కావున, జనవరి 8న పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలకు హాజరుకావాల్సిన అభ్యర్థులు జనవరి 11న ఉదయం 5 గంటలకు యధావిధిగా పరేడ్ గ్రౌండు నందు హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. కావున, అభ్యర్థులు ఈ మార్పును గమనించి, గతంలో తమకు కేటాయించిన జనవరి 8వ తేదీకి బదులుగా జనవరి 11న పోలీసు పరేడ్ గ్రౌండు నందు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలకు యధావిధిగా హాజరుకావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో కోరారు.

# పిఎసిఎస్ పదవులపై అధిష్టానం ఆంక్షలు!

### -నోరు జారితే చర్యలు తప్పవని పరోక్ష హెచ్చరికలు?
### -దాగుడుమూతలు దండాకోర్..! ఎక్కడి వారక్కడే గుప్ చప్.!



మెరకముడిదాం, జనవరి 6, మేజర్‌న్యూస్

మెరకముడిదాం మండలంలో జరుగుతున్న పిఎసిఎస్ నామినేటెడ్ పోస్టుల వ్యవహారంపై తెలుగుదేశం పార్టీలో గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఈ గందరగోళాన్ని నయానో, భయానో తాత్కాలికంగా చల్లార్చిన స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ అసమ్మతి పంజా విప్పక మానదని చెప్పక తప్పదు. ఈ పదవుల పందేరంపై చోటు చేసుకున్న గందరగోళం చిలికి, చిలికి గాలి వానలా మారిన నేపథ్యంలో ఒక పక్క కూటమి ధర్మాన్ని విస్మరించారని బిజెపి అంటుండగా, మరోపక్క జనసేన తమకు జరిగిన బాధను తట్టు కోలేక, బయటకు చెప్పుకోలేక లోలోన కుమిలి పోతూ, బయటకు పక పక నవ్వుతూ తమ హావ భావాలను ప్రదర్శిస్తూ గుమ్మనంగా ఉంది. కూటమి ధర్మం ప్రకారం బిజెపి, జనసేన పార్టీకి నామినేటడ్ పదవులు వాటా కావాలని, ఇరు పార్టీలు పట్టు బట్టగా బిజెపికి డిస్కషన్ లేకుండానే టిడిపి అధినాయకత్వం నో వేకెన్సీ బోర్డు పెట్టేసింది. జనసేనకు మాత్రం నాలుగు సొసైటీలలో 12 పదవులు ఉండగా ఒకే ఒక్క సొసైటీలో అదీ కూడా వైస్ ప్రెసిడెంట్ పదవిని చినబంటుపల్లి సొసైటీలో కేటాయిం చినట్లు సమాచారం. అయితే ఈ పదవిని మండల జనసేన పార్టీ అధ్యక్షురాలును స్వీకరించమని కోరగా, దానిని పుచ్చుకునేందుకు మండల జనసేన పార్టీ అధ్యక్షు రాలు విముఖత చూపుతూ, సున్నితంగా, సుతిమెత్తగా తిరస్కరిం చినట్లు తెలియవచ్చింది. అయితే అలిగితే అట్టు ఉండదు ముక్కా ఉండదనీ గ్రహించిన జనసేన పార్టీ ఆ పదవిని తమ పార్టీలో ఎవరికో ఒకరికి కట్టబెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేసిందని తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం అధికార పార్టీలో గాలివానగా మారిన ఈ వ్యవహారం స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పెను తుపానుగా మారి తీరం దాటే ప్రమాదం ఉందని, ఆ అవకాశం కోసం ఎదురుచూస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అసమ్మతి వాదులు నుంచి వినిపిస్తుంది. అసలే అత్తెసరు మార్కులతో మొన్న జరిగిన ఎన్నికలలో పాసైన తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా నెట్టుకు రాగలదో! ఎదురుచూడాల్సిందే. కాగా మండలంలో నాలుగు పిఎసిఎస్ లు మెరకముడిదాం, సోమలింగాపురం, శాతామవలస, చిన బంటుపల్లి సొసైటీలు ఉన్నాయి. ఈ సొసైటీల పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్లు పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఇన్నాళ్లు ఉన్నారు. మండలం లో ఉన్న నాలుగు సొసైటీలకు గానూ శనివారం సోమలింగాపురం, చినబంటుపల్లి సొసైటీలకు అధ్యక్షుల్ని ప్రకటించగా వారు ఇరువురు కొత్తగా తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారే కావడం గమనార్హం. మిగిలిన మెరకముడిదాం, శాతామవలస సొసైటీలకు పదవుల పందేరం వాయిదా పడింది. సొసైటీ పదవులు పై కొండ అంచు పంచాయతీలైన శాతమ వలస, గరుగుబిల్లి, యాడిక, సిరిదేవపురం ,గొల్లలవలస, రాచగుమడాం పంచాయతీలు, కొండ ఇవవతల ఉన్న ఎం రావివలస పంచాయితీ పెద్దలు కావాలని ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ సొసైటీ పరిధిలో పదవులు దక్కని వారు అసమ్మతి వర్గంలోకి వెళ్ళే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముందు వచ్చిన చెవులు కన్నా వెనుక వచ్చిన కొమ్ములు వాడిని సామెతను తలపించే విధంగా అధినాయకత్వం కొత్త వారికే పదవులు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంసంగా మారి తెలుగుదేశం పార్టీ పుట్టముంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై తెలుగుదేశం పార్టీలో విభేదాలు ఒక్కసారి గుప్పు మన్నాయి. మండలంలో అసమ్మతుల అభిప్రాయాలను మేజర్ న్యూస్ పూర్తి వివరాలతో శనివారం ప్రచురించిన ఆ పార్టీ ఒక్క సారిగా అలర్ట్ అయింది.ఈ వార్తపై అధిష్టానం మేల్కొని మండల క్యాడర్ కు దీనిపై స్పందించవద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అందిస్టానం గీత దాటి స్పందిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పరోక్ష హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసినీయ సమాచారం ద్వారా తెలియ వచ్చింది. పార్టీలో అభిప్రాయ బేధాలు ఉంటే భరించాలి, లోలోన దాచుకోవాలి. అలా కాకుండా, బయట పెట్టిన వారికి వేటు తప్పదని హెచ్చరికలు వెళ్లినట్లు సమాచారం. దీంతో మండల టిడిపి అంతా గుప్ చప్ అయిపోయినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మెరకముడిదాం మం డలంలో బలీయంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గత తప్పిదాలను నెమరు వేసుకుంటూ, ఈ పరిణామాలను నిశితముగా పరిశీలిస్తుంది. తమ ఫోకస్ నంతా స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతుంది. ఏ ఒక్క అవకాశం వచ్చినా అంది పుచ్చుకు ని మండలంలో పాగా వేసేందుకు తమలో ఇంతకు ముందు ఉన్న గ్రూపు రాజకీయాలను పక్కన పెట్టి అంతా ఒక్కటై పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఇప్పటి నుంచే కృషి చేస్తున్నట్లు సమాచారం. ఇంట గెలిచి రచ్చ గెలవాలని కాన్సెప్ట్ తో మండలం నిలబెట్టుకొని తన పెత్తనం కొనసాగించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో ఉండగా, తెలుగుదేశం పార్టీ అధికారం ఉంది కదా! అనే ధీమాతో కుందేలు, తాబేలు కథను తలపించే విధంగా వ్యవహ రిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడే ఇన్ని ట్విస్టులు జరుగుతుంటే అతికొద్ది కాలంలో విడుదల కాబోతున్న మార్కెట్ కమిటీ పదవి పందారంలో మరిన్ని ట్విస్టులు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

12

## శంబర జాతరలో పార్కింగ్ స్థలాలకు వేలం పాట

### ప్రధాన జాతరతో పాటు పది వారాలు నిర్వహణ
### ఈనెల 8వ తేదీన శంబర సచివాలయంలో వేలం పాట

మక్కువ, జనవరి 5, మేజర్‌న్యూస్



ఈనెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ప్రధాన జాతరతో పాటు 10 వారాలు పార్కింగ్ ప్రదేశాలు నిర్వహణ , మరియు దుకాణదారులు నుండి ఆశీలు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నామని మక్కువ మండల ఈవోపీఆర్ డి , పి దేవకుమార్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 8వ తేదీ బుధవారం నాడు శంబర గ్రామపంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. జాతరలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొని , అలాగే దుకాణదారులు నుండి సొంత మనుసులతో ఆసీలు వసూలు చేసుకొనుటకు వేలం పాట నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాల కోసం శంబర గ్రామపంచాయతీ కార్యదర్శులు గణేష్ సెల్ నెంబరు 8247416212 గాని , లేదా 944085117 తమ గాని సంప్రదించాలని ఆయన కోరారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 8 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరుకావాలని కోరారు. పాటలు పాల్గొని దంచినవారు 20 వేల రూపాయలు దరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు. వేలం పాట కైవసం చేసుకున్న పాటదారు పాడిన పాటలో మూడో వంతు సొమ్మును తక్షణమే చెల్లించాలని తెలిపారు. మిగిలిన సొమ్మును జాతర ముందు రోజైన జనవరి 26వ తేదీన చెల్లించాలని ఆయన తెలిపారు. వేలం పాటను కైవసం చేసుకున్న వారు పంచాయతీ అధికారులు నిర్ణయించిన ధర మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుమించి అదనంగా వసూలు చేస్తే పాటను రద్దు చేసే అధికారం తమకు కలదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఆధ్వన్నంగా నర్సాపురం రహదారి ఆందోళనలో గ్రామస్థులు

రామభద్రపురం, జనవరి 5, మేజర్‌న్యూస్



మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గోతులు గుంతలమయం కావడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడో దశాబ్ద కాలం క్రితం నిర్మాణం చేసిన ఈ రోడ్డు పూర్తిగా మరమ్మతులకు గురయింది ముఖ్యంగా ఈ రోడ్డు గుండా రాత్రి వేళల్లో రావాలంటే గ్రామస్థులు హడలెత్తుపోతున్న అన్నారు వాహనాలు ఎప్పుడు ఏ గొంతులో పడి ప్రమాదం జరుగుతుందోనని బెంబెలెత్తిపోతున్నా తున్నారు అంతేకాకుండా ఈ రోడ్డు వెడల్పు కూడా సుమారు ఎనిమిది మీటర్లు కంటే తక్కువగా ఉండడం వల్ల కూడా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించిన నర్సాపురం గ్రామానికి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభించిన సర్పంచ్ శంకర్



నరసన్నపేట, జనవరి 6, మేజర్ న్యూస్:

నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని జగన్నాథపురం వీధి సిమెంట్ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ బూరల్లి శంకర్. ఈ సిమెంట్ రహదారి పనులు నిర్వహణకు గ్రామపంచాయతీ 150000 రూపాయలు కేటాయించింది. పట్టణంలోని రహదారుల నిర్మాణానికి గ్రామపంచాయతీ కృత నిశ్చయంతో ఉందని, ప్రాధాన్యతాక్రమంలో సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, వార్డు సభ్యులు, వీధివాసులు పాల్గొన్నారు.